


# కౌముది పై మీ ప్రతిస్పందన

Just now I have seen our " Koumudi".It is superb. You are taking keen interest to shape it in a specific way. Congratulations

- Rama Chandramouli, Warangal

thank you very much for posting copy of Koumudi...it is a wonderful issue....... especially Gollapudi's article is really very nice..

- Alapati suryanarayana, Hyderabad

mukachitram,kavitha chhalaa arthavanthagaa vunnayi..sampadakeeyam chala bagundi..Koumudi chala muchata gaa theesukosthunnaru..abhinandanalu..

- Perugu Ramakrishna, Nellore

మారుతిరావు గారి జుజుమురా  బాగుంది. ఆయన వాడిన భాష, అది ప్రవహించిన తీరు గొప్పగా ఉన్నాయి. కథనం మగవాడి మనస్తత్వానికి అద్దం పట్టింది. కొస మెరుపు చదివే ముందు మీరా కామినీ దయ్యమేమో అనుకున్నాను. ఇదే కోవకి చెందిన మరొక మంచి కథ బుర్రా వేంకటసుబ్రహ్మణ్యం రాసిన "పేరిస్" అనే పాత కథ.

- డా.వేమూరి వెంకటేశ్వర రావు

మారుతీ రావు గారి 'జుజుమురా' ఒక అద్భుతమైన దృశ్యకావ్యంలా కనిపించింది. చదువుతున్నంత సేపూ మేము ఆ ప్రదేశాల్లో ఉన్నట్లూ, ఆయా పాత్రలు కళ్ళముందు కదిలినట్లూ అనిపించాయి. ఇంత చక్కటి కథ 35 సంవత్సరాలక్రిందటే వచ్చిందంటే నమ్మలేకుండా ఉన్నాము..

- *రామినేని శ్రీలత, హైదరాబాదు*

మారుతీరావు గారు సినిమాల్లో విలన్ లానే తెలుసు మాకు. ఆయనలో ఇంత ప్రతిభావంతమైన రచయిత దాగి వున్నాడని ఇప్పుడే తెలిసింది. ఇలాంటి విషయాల్లో 'కౌముది' చేస్తున్న ప్రయోగాలు బహు అభినందనీయం..

- *పి.వి.గురునాధ ప్రసాద్ , లాస్ యేంజల్స్*

గొల్లపూడి గారు వ్రాసిన ఈ  కథని నేను 30 సంవత్సరాలక్రిందట చదివాను. చాలా సంవత్సరాలు దాన్ని మరచిపోలేక పోయాను. మళ్ళీ ఇనేళ్ళ తరువాత ఆ కథని మళ్ళీ మా ముందుకి తెచ్చి నా జ్ఞాపకాల్ని 30 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళారు... మిమ్మల్ని ఎలా అభినందించాలో తెలియడం లేదు.

- *పర్వతనేని  శివరామ్ , కెనడా*

'జుజుమురా' మళ్ళీ, మళ్ళీ చదివాను. ఎందుకింత నచ్చుతోందా అని మళ్ళీ, మళ్ళీ చూశాను. రచయితగారు పాఠకులని తన పాత్రలతో పాటు తీసుకెళ్ళారు. అలానే పాఠకులు ఏమి జరుగుతుందని ఊహిస్తారో ఒక్కోసారి అలాగేనూ, మరోసారి విభిన్నంగానూ చిత్రించి పట్టేశారు. చక్కటి కథనం, అనితరసాధ్యమైన టెక్నిక్.. హేట్సాఫ్ టు గొల్లపూడి గారు

*-సుంకర లక్ష్మీ భవాని , గుంటూరు*

'జుజుమురా' కథ ముగించాక మనసంతా బరువెక్కిపోయింది. చాలా సేపు పాత్రలు వదిలేసిన జ్ఞాపకాల వలలోంచి బయటికి రాలేకపోయాను. ఎంత సున్నితంగా, మధురంగా, భారంగా ముగిసిందో కథ..ఈ మధ్య కాలంలో ఇంత చక్కటి కథని చదవలేదు.

*- కె.పి. సత్యనారాయణ మూర్తి , నెవార్క్*

'జుజుమురా' లో సంఘటనలు అల్లిన తీరు చాలా గ్రేట్ గా వుంది. మీరా, హీరో బస్సు ఆగి, క్రిందికి దిగినప్పుడు వారి మధ్య జరిగిన సంభాషణ రచయితగారి నేర్పరి తనానికి గొప్ప నిదర్శనం.. కేవలం ఐదారు సంభాషణల్లో వారి మధ్య సాన్నిహిత్యాన్ని కల్పించారు. అలానే అమ్మాయి కౌగలించుకున్నప్పుడూ అతను కళ్ళజోడు తీసి పెట్టుకోవడం..చాలా సున్నితమైన శైలి..

*- ఎ.వి.కె.గంగాధర్ , డిట్రాయిట్*

'జుజుమురా' కథ చివరలో హీరోని బలవంతంగా బస్సు ఎక్కించి మీరా క్రిందట నిలబడి పోవడం..మనసుని మెలిపెట్టేసింది...

*- ఎ.ఎస్. శ్రీపతి, ఆస్ట్రేలియా*

'మలుపు' కథ సింపుల్ గా, చక్కగా వుంది. శారద గారి కథల్లోని ఈ సరళీకరణ తన కథల్ని హాయిగా చదివింపచేస్తుంది. ఇంకా మరిన్ని మంచి కథలకోసం శారదగారి రచనలకోసం ఎదురుచూస్తుంటాము..

*- రత్నపాప, విష్ణుప్రియ - విజయవాడ*

'ఉన్నోళ్ళు' కథ అంత బాగా అర్థం కాలేదు. రచయిత చెప్పదలచుకున్నదేమిటో స్పష్టంగా తెలీలేదు..

*- బాబూరావు కొండవీటి , ఆస్టిన్, టెక్సాస్*

'ప్రేమలేని చోటు' సీరియల్ ఏమాత్రం బిగి తగ్గకుండా సాగుతోంది. ఏమిటండీ..డిసెంబర్ నెలతో ముగిస్తారా!? మరికొన్ని నెలలు సాగితే బావుండేది.. జనవరి నుంచీ కొత్త ఫీచర్స్ అంటున్నారు.. మేమంతా చాలా ఈగర్ గా ఎదురుచూస్తున్నాము

*- పొన్నలూరి కాంతారావు , అబుదుబాయ్*

'విజేత' మహేష్ వీరిన గారి గురించిన వ్యాసం చాలా బావుంది. ప్రతి వ్యక్తినీ మీరు పరిచయం చేస్తున్న విధానం వైవిధ్యంగా, చాలా ఆసక్తికరంగా వుంటోంది..మీరు ఆయా సంఘటనల్ని గుది గుచ్చి, వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా కథనం కొనసాగించడం..ప్రతినెలా ఈ ఫీచర్ కోసం మమ్మల్ని ఎదురు చూసేలా చేస్తోంది..

*-యు.వి.బి. సత్యవతి , జర్మనీ*

సురేందర్ రెడ్డి గారి పరిచయంలో ఆయన గురించి ఎక్కడా రాని విశేషాల్ని తెలియచేశారు. బిజీ దర్శకుల్ని వారి కొత్తసినిమాలకి

ముందుగానే మీరు ఇంటర్వ్యూ చేసి అందిస్తున్న విధానం బావుంటోంది..

*- గుమ్మడి వీరవెంకట్ - ఫీనిక్స్, అరిజోనా*

ఎప్పుడో డి.కామేశ్వరి గారి నవలలు, కథలు విరివిగా చదివే వాళ్ళం. వారి పరిచయం ప్రచురించి మళ్ళీ మధురమైన రోజుల్ని గుర్తుకి తెచ్చారు. చాలా సంతోషం..

*- డి.వి. సుబ్బారావు , విజయవాడ*

కంఠంనేని గారి కథ అధివాస్తవిక ధోరణిలో సాగింది. కాస్త భయం అనిపించినా పాత ఇంగ్లీషు సినిమాల్ని గుర్తుకు తెచ్చింది. ప్రతినెలా వారి కథలు విభిన్నంగా వుంటున్నాయి.

*- కె.నారాయణ మూర్తి , మిల్‌వాకీ, ఓరెగాన్*

ఈ నెల అమెరికాలక్షేపం చాలా హడవిడిగా వ్రాసేసి నట్లుంది.. ఆయన ఘంటసాల కార్యక్రమాల్లో బిజీగా వున్నట్లున్నారు. ఐనా క్రమం తప్పకుండా ప్రతి శీర్షికనీ మీరు కొనసాగిస్తున్న తీరు బహు అభినందనీయం..

*- ఓలేటి పార్వతీదేవి , మినియాపోలిస్*

